


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 19 అక్టోబర్ 2025 పేజీలు 05


### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను

## వేగవంతం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**




**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

నిరుపేదల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధి పొందిన వారు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను

## వేగవంతం చేయాలి



- వివిధ కారణాలతో నిలుపుదల జరిగిన లబ్ధిదారుల వివరాలతో జాబితా రూపొందించాలి
- మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేయాలి
- మున్సిపాలిటీల పరిధిలో అనధికార నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలి
- పారిశుధ్య నిర్వహణపై అధికారులు శ్రద్ధ వహించాలి
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**


నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులు, ఆస్తి పన్నులు వసూలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ( మిగితా...2లో )

### బీసీ రిజర్వేషన్ల సాధనకు బెల్లంపల్లిలో

## బంద్ విజయవంతం

**బెల్లంపల్లి, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్రం లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకు శనివారం బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన బంద్ లో భాగంగా బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్ లో బంద్ విజయవంతమైంది. డివిజన్ కేంద్రమైన బెల్లంపల్లి లో వ్యాపార వాణిద్య సంస్థలు, పెట్రోల్ బంక్ లు స్వచ్ఛందంగా మూసివేసి బంద్ పాటించారు. ఉదయం నుంచి మధ్యానం వరకు ఆటోలు ఇతర ప్రైవేట్ వాహనాలు నడవ లేదు. పట్టణంలో పూర్తిగా రవాణా స్థంభించి పోయింది. ఆర్టీసీ బస్సులు పాక్షికంగా నడిచాయి. ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలు బంద్ పాటించాయి. బెల్లంపల్లి పట్టణం లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా, పాత రామాటా కీస్ చౌరస్తాలలో రాస్తా రోఖో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షురాలు ఎర్ర సువర్ణ, బీసీ జేఏసీ నాయకులు మాజీ మున్సిపల్ మత్తమారి సూరిబాబు, మాజీ వైస్ చైర్మెన్ బత్తుల సుదర్శన్, సీపీఐ జిల్లా సీనియర్ నాయకుడు చిప్ప నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గెల్లి జెయరామ్ యాదవ్, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ టీ. మానిరామ్ సింగ్‌లు మాట్లాడారు. రిజర్వేషన్ పై హైకోర్టు, సుప్రీం కోర్టు ద్వారా బీసీ బిల్లు అమలు కాకపోవడంతో రానున్న రోజుల్లో బీసీలు అన్నిరంగాల్లో రిజర్వేషన్లు కోల్పోతారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధనకు కేంద్ర ప్రభుత్వం పై పోరాడాలన్నారు. ఈ విశయంపై దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మునిమంద రమేష్, దావ రమేష్ బాబు, కొలిపాక శ్రీనివాస్, రామచంద్రం, బొంతలలక్ష్మి నారాయణ,తిలక్ అంబేద్కర్,గుండా ప్రశాంత్, బొల్లు మల్లయ్య, జీవరత్నం, గైని తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## కౌలు రైతుల నమోదును పగడ్బందీగా చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**




కలెక్టరేట్ నుండి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పత్తి కొనుగోళ్లు, కౌలు రైతుల నమోదు, క్రాప్ బుకింగ్, పంట నష్టం అంచనాలపై మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ కార్యకలాపాలు సజావుగా కొనసాగేందుకు ప్రతి మండల స్థాయిలో సమన్వయం పెంచాలని సూచించారు. కపాస్ కిసాన్ స్లాట్ బుకింగ్ ప్రక్రియను సమయానికి పూర్తి చేసి, రైతుల సౌకర్యం కోసం అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని ఆదేశించారు. కౌలు రైతుల నమోదులో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా పర్యవేక్షణను బలోపేతం చేయాలని, అర్హులైన ప్రతి రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో తూకం, రవాణా, చెల్లింపు వంటి ప్రక్రియలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మార్కెట్ యార్డ్ స్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇటీవలి కురిసిన వర్షాల కారణంగా పంట నష్టాలు సంభవించిన ప్రాంతాల్లో అంచనాలు నమోదు చేసి, రైతులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, ఏడి మార్కెటింగ్ గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ సంస్కృతిని కాపాడాలి

**- చదువుకూ ప్రాధాన్యం ఇవ్వాలని - ఎస్పీ అఖిల్ మహాజన్ - ఆదివాసీ ఆచారాలతో ఘన స్వాగతం**



**సిరికొండ అక్టోబర్ 18 సూర్య మేజర్ న్యూస్**

మానవ సమాజానికి ఆదివాసీ సంస్కృతి ఓ ఆభరణమని, ఆ సంప్రదాయాలను కాపాడి భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మండలంలోని రీమ్మ గ్రామంలో శనివారం నిర్వహించిన దండారి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను ఆదివాసీ ఆడపడుచులు సంప్రదాయ పద్ధతిలో హారతి ఇచ్చి, గుస్సాడీ బృందం నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలు ఎంత ముఖ్యమో చదువూ అంతే అవసరమని, పిల్లలను తప్పకుండా పాఠశాలకు పంపాలని, విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని తల్లిదండ్రులకు సూచించారు. తరువాత ఆయన గుస్సాడీ, దండారి కళాకారులతో కలిసి నృత్యం చేస్తూ ఉత్సవాలను ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్, ఇచ్చోడ సీఐ బండారి రాజు, సిరికొండ ఎస్సై పూజ, గ్రామ పటేల్ సిడం శంకర్, రీమ్మ తోడసం అమృత్ రావ్, లాల్సవ్, మాజీ సర్పంచ్ పెందుర్ అనిల్ కుమార్, మహేంద్ర, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఐ వి నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,అక్టోబర్ 18,సూర్య మేజర్ న్యూస్ :**

హెచ్ ఐ వి, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా హెచ్ ఐ వి నియంత్రణ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రోగ్రాం అధికారి డా. సుధాకర్ నాయక్ లతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్ వ్యాధి నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రజలకు వ్యాధి పట్ల ఉన్న అపోహలు, అనుమానాలను తొలగించి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షను రూపుమాపేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఆరోగ్య ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని పరీక్షలతో పాటు హెచ్ఐవి, ఎస్ టి ఐ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. యువత హెచ్ ఐ వి, ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి నియంత్రణలో భాగస్వాములై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎం ఓ వెంకటేశ్వర్లు, సి హెచ్ ఓ నామ్ దేవ్, వైద్యాధికారులు, ఐ సి టి సి కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**- వివిధ కారణాలతో నిలుపుదల జరిగిన లబ్ధిదారుల వివరాలతో జాబితా రూపొందించాలి - మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేయాలి - మున్సిపాలిటీల పరిధిలో అనధికార నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలి - పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులు శ్రద్ధ వహించాలి - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. లబ్ధిదారులకు మంజూరు కాబడి పనులు ప్రారంభం కానీ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా ప్రారంభించేలా చూడాలని, బేస్మెంట్, లెంటల్, స్లాబ్‌ల స్థాయిల వారీగా జరిగిన నిర్మాణ పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు ఫోటోలను పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. వివిధ కారణాలతో నిలుపుదల జరిగిన లబ్ధిదారుల వివరాలతో జాబితా రూపొందించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేయాలని, మున్సిపల్ ఆదాయాన్ని పెంపొందించాలని, ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపాలిటీలకు సంబంధించి అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో అనధికార నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మురుగు కాలువల నిర్మాణాలలో సామాజిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై అధికారులు శ్రద్ధ వహించాలని, నివాస ప్రాంతాలు, మురుగు కాలువలు, అంతర్గత రహదారులపై ఎప్పటికప్పుడు చెత్తను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించేలా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్ మోహన్ రావు, గృహ నిర్మాణ శాఖ పి.డి. బన్సీలాల్, గృహ నిర్మాణ శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లక్కీడ్రా పద్ధతిన గురుకుల పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక

### - జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్

**మంచిర్యాల బ్యూరో,అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని గురుకుల పాఠశాలలలో ఖాళీగా ఉన్న సీట్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లక్కీ డ్రా పద్ధతిన ఎంపిక చేసి భర్తీ చేయడం జరిగిందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని గురుకుల బాలికల పాఠశాలలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు 74 సీట్లు ఖాళీగా ఉండగా 37 సీట్లను భర్తీ చేయడం జరిగిందని, బాలుర గురుకుల పాఠశాలలలో 89 సీట్లు ఖాళీగా ఉండగా 38 సీట్లను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 3 సార్లు పరీక్ష రాత పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని, చివరిగా సీట్ల భర్తీకి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## బేల బంద్ విజయవంతం

**బేల, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకు బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిచ్చిన బంద్ శనివారం బేల మండల కేంద్రంలో సంపూర్ణంగా స్వచ్ఛందంగా బంద్ విజయవంతమైంది. ఈ బీసీ బంద్ కు మండలంలోని ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో పాటు ఎమ్మార్పీఎస్, ఆదివాసీ, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు, మేధావులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిసి లకు స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించేంత వరకు పోరాటం చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో మండల బిసిల జేఏసీ కార్యాచరణ ప్రకటన చేసి 42శాతం వచ్చే వరకు పోరాటం చేస్తామని అన్నారు.



## ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) గోదాంను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం పరిశీలించారు. ప్రతి నెలా నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా కలెక్టర్ గోదాంలో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ వ్యవస్థ, అగ్నిమాపక పరికరాల లభ్యత, విద్యుత్ వ్యవస్థ, యంత్రాల నిల్వ విధానం తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం లు అత్యంత భద్రతతో సంరక్షించబడాలని, గోదాం పరిసర ప్రాంతంలో అనధికారిక ప్రవేశం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యంత్రాల రికార్డులు సక్రమంగా నిర్వహిస్తూ, అవసరమైనప్పుడు సులభంగా గుర్తించగలిగే విధంగా వర్గీకరణ చేయాలని సూచించారు. అదేవిధంగా గోదాం వద్ద అగ్నిమాపక పరికరాలు సమయానికి పనిచేస్తున్నాయా, భద్రతా సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారా అనే విషయాలను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు పంచాపూల, పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్ తో పాటు ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

మొదటి పేజీ తరువాయి...

శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రోగ్రాం అధికారులు, ఐ కె పి ఏ పి ఎం లు, గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, పంచాయితీల పరిధిలో ఆస్తి పన్ను వసూలు, పారిశుద్ధ్యం, వారసంత వేలం డబ్బుల వసూలు, వ్యక్తిగత మరుగుదొడ్, పంచాయతీ కార్యదర్శుల హాజరు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో జిల్లాలో లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లలో పనులు మొదలు పెట్టని 2 వేల 745 ఇండ్లకు సంబంధించి ఈ నెల 23వ తేదీ వరకు పనులు ప్రారంభించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకం క్రింద పి.వి.పి.జి లకు మంజూరైన ఇళ్లను త్వరగా పనులు ప్రారంభించాలని తెలిపారు. మండల సమాఖ్య నుండి లబ్ధిదారులకు కొంత రుణం అందించాలని, గ్రామపంచాయతీలో 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తిపన్నులు వసూలు చేయాలని, గ్రామ పంచయతీల పరిధిలో పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని తెలిపారు. వర్షాకాలం ముగిసినందున గ్రామాలలో రహదారులపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలని, జిల్లాలోని వారసంతలను వేలంలో దక్కించుకున్న వారి నుండి వాయిదా సొమ్మును వసూలు చేసి గ్రామపంచాయతీ అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని, మరుగుదొడ్లు లేని గృహాలను గుర్తించి జాబితా సిద్ధం చేయాలని తెలిపారు. పంచాయితీ కార్యదర్శుల హాజరుపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి.డి.వేణుగోపాల్,డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## జన్నారంలో సంపూర్ణ బంద్

**జన్నారం, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ, ఇతర బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. తెలంగాణ హైకోర్టు బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈ బంద్‌కు పిలుపునిచ్చారు. బీసీ సంఘాల డిమాండ్‌కు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు పలు విద్యార్థి, ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. మండలంలో ఉదయం నుంచే బంద్ ప్రభావం కనిపించింది. దీనితో జనజీవనం దాదాపు నిలిచిపోయింది. దుకాణాలు, వ్యాపార సంస్థలు మూసివేశారు. ఆటోలు, బస్సులు, పెట్రోల్ బంక్ లు, బ్యాంకులు, విధ్యాసంస్థలు వంటి రవాణా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో మండల కేంద్రంలో ఎక్కడికక్కడ ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా కనిపించాయి. ఈ కార్యక్రమంలో బీసి ఉద్యమ నాయకులు కోడూరి చంద్రయ్య, కాసెట్ట లక్ష్మన్, పురుషోత్తం, కడార్ల నర్సయ్య, లక్ష్మినారాయణ, గోపి సత్యనారాయణ, బిజేపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ ను రాజకీయం చేయొద్దు

### - ఐక్య బీసీ సంఘాల నాయకులు

**లక్షెట్టిపేట,అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్:** బీసీ రిజర్వేషన్స్ కు వ్యతిరేకంగా కొందరు వ్యక్తులు బీసీల హక్కులను కాలరాసే విధంగా హైకోర్టులో పిటిషన్ వేసి స్టే వచ్చేలా చేశారని రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ సంఘాల నాయకుల పిలుపుతో శనివారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా విజయవంతమైంది. శనివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐక్య బీసీ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 % చట్టసభల్లో సముచిత స్థానాన్ని కల్పించాలన్నారు. పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు బీసీ లకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఎంతో ముందు చూపు రాజ్యాంగంలో మెజారిటీ ప్రజలకు న్యాయం చేయాలని రిజర్వేషన్స్ కల్పిస్తే కొందరు అడ్డు పడటం అన్యాయమని వివరించారు. కాగా, పట్టణంలో బంద్ సంపూర్ణంగా జరిగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సీఐ రమణ మూర్తి, ఎస్సై సురేష్ లు బందోబస్త్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు ఆరీఫ్, అశోక్, బియ్యాల తిరుపతి,బీజేపీ నాయకులు ముత్తే సత్తయ్య,బీ ఆర్ ఎస్ నాయకులు పాదం శ్రీనివాస్, అంకతి రమేష్, బీసీ ప్రజాసంఘాల కన్వీనర్ కళ్యాణం రవి, కుల సంఘాల నాయకులు అంకతి కిషన్,మాజీ రైతు సమితి అధ్యక్షులు చుంచు తిరుపతి,అంబేద్కర్ సంఘం నాయకులు చిప్పకుర్తి నారాయణ, తొగరి రాజు, మాలం చిన్నయ్య, పెద్ద మొత్తంలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.






సూర్య
www.suryaa.com
ఆదివారం 19 అక్టోబర్ 2025

# సెక్యూరిటీ సిబ్బందికి పదోన్నతి కల్పించాలి



**- బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఎస్ అండ్ పిసి ఫిట్ సెక్రెటరీ కొమ్ము బాపు**

**- బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు నాతాడి శ్రీధర్ రెడ్డి**

**శ్రీరాంపూర్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా, ఎస్ అండ్ పిసి డిపార్ట్ మెంట్ కమిటీ సమావేశం అతిథిగా నాతాడి శ్రీధర్ రెడ్డి శ్రీరాంపూర్ ఏరియా బిఎంఎస్ ఉపాధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడడం, సంస్థ శ్రేయస్సు కోసం పనిచేయడం, పరిపాలన విభాగంలో అంకిత భావంతో పని చేయడం, నిరంతరం ఎల్లవేళలా సంస్థ మనుగడకు పని చేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి పదోన్నతులు కల్పించాలని పెండింగ్ లో ఉన్న నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేసినారు. ఎస్ అండ్ పిసి డిపార్ట్ మెంట్ ఫిట్ కార్యదర్శిగా కొమ్ము బాపు నీ ఎన్నుకున్నట్లు ప్రకటించినారు, శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జెక్కు రెడ్డి కి ఫిట్ సెక్రెటరీగా నియామకా పత్రం అందించినారు. ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న కోశాధికారి గూడ శ్రీకాంత్, రాజారామ్ కిరణ్, గొనె రామకృష్ణ, కుమ్మరి చంద్ర శేఖర్, కుంట రాజు, చల్ల ప్రశాంత్, కొర్ర నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



## యువత మాదక ద్రవ్యాలకు దూరం గా ఉండాలి-షీ టీమ్

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లాకేంద్రంలోని ఎస్ సి కళాశాల బాలుర వసతి గృహంలో విద్యార్థులకి షీ టీం సభ్యులు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, ఆకతాయిల ఆట కట్టించి



మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అని, యువత చేదు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అలాగే సైబర్ నేరాల గురించి తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించి వచ్చిన షీ టీం నెంబర్ 6303923700 సంప్రదించాలని కోరారు. అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు శ్రవణ్, జ్యోతి, శ్రీలత, దివ్య, వసతి గృహం సంక్షేమ అధికారి కుమారస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

# బంధు విజయవంతం

**ఖానాపూర్ టౌన్ అక్టోబర్ 18 సూర్య మేజర్ న్యూస్**

బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖానాపూర్ బంద్ విజయవంతం అయింది. విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించినవి. అన్ని రాజకీయ పార్టీల నాయకులు బందుకు మద్దతు తెలిపినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికెని దయానంద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, ఆత్మ చైర్మన్ తోట సత్యం,బిఆర్ఎస్ నాయకులు రాజ గంగన్న, అబ్దుల్ ఖలీల్, వాల్ సింగ్, వామపక్ష పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## జే ఏ సి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బీసీ బంద్ కు మద్దతుగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

జే ఏ సి ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బీసీ బంద్ కు మద్దతుగా సీపీఐ పార్టీ వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ముఖ్య అతిథిగా



పాల్గొని మాట్లాడారు.. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోర్టు స్టేను వెంటనే రద్దు చేయాలని బీసీ రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనిలి జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో అన్ని పార్టీలు బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చి గవర్నర్ కు పంపిన గవర్నర్ ఆమోదం తెలుపకపోవడం బీజేపీ కుట్ర అని అన్నారు, ఇప్పటికైన తెలంగాణ ప్రాంత బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, లు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి బీసీ బిల్లు పార్లమెంటు లో పెట్టి ఆమోదం తెలుపాలని డిమాండ్ చేశారు, బీసీ బంద్ కు స్వచ్ఛంద గా మద్దతు తెలిపి బంద్ లో పాల్గొన్న వర్తక సంఘం విద్యా సంస్థలు ఆటో యూనియన్ వివిధ కుల సంఘాల వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్, రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి పౌలు, కాదండీ సాంబయ్య, పార్టీ నాయకులు మెతుకులు రాజు, తోకల రాజన్న, మారపెల్లి రవి, పోటర్ల రాములు, కుక్క దేవానంద్, కారుకూరి రాయలింగు, బత్తుల మొగిలి, బోయపోతుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీరిచేల్మ బంద్

**ఇచ్చోడ అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

42% బీసీల రిజర్వేషన్ బంద్ తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు మద్దతుగా ఇచ్చోడ మండలంలోని సీరిచేల్మ గ్రామం లో శని వారం రోజున బంద్ జరిగింది.తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలి 9వ షెడ్యూల్ లో చట్టబద్ధత కల్పించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలనే జేఏసీ పిలుపు మేరకు సిరిచేల్మ లో అన్ని కుల సంఘాలు ఏకమై మనవహారం నిర్వహించారు. సిరిచెల్మ గ్రామ ప్రజలు సిరిచేల్మ బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీసీల రిజర్వేషన్ కై సంపూర్ణ బంద్

**నెన్నెల అక్టోబర్ 18 సూర్య మేజర్ న్యూస్**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కొరకు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న బందులో భాగంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపుమేరకు శనివారం



మండలం కేంద్రంలో సంపూర్ణ బంద్ పాటించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఎం ఏ ఇబ్రహీం మాట్లాడుతూ బీసీలకు న్యాయంగా రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లను ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందుకు రాబోయే రోజుల్లో ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు. బందుకు మద్దతుగా ప్రైవేటు వ్యాపార సముదాయాలు ప్రభుత్వ పాఠశాలలలో స్వచ్ఛందంగా బందును పాటించి మద్దతు తెలిపాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పురం శెట్టి తిరుపతి, నాయకులు గడ్డం స్వామి గౌడ్, పూదరి అంజన్న, గాజు ప్రవీణ్ ,అరుణ్ సింగ్, దురిశెట్టి రవి, భీమరాజుల శ్రీనివాస్, సర్వర్, తాజ్, ముస్కే రాము, ముస్కే లక్ష్మణ్, గుజ్జులా బనేష్, సంతోష్, చోటు, జంపాల భాస్కర్, పంజాల అంజన్న, సత్యనారాయణ,సందీప్, నందిపేట రాజం, నందిపేట నవీన్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోదకాలు వ్యాధి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**నెన్నెల అక్టోబర్ 16, సూర్య మేజర్ న్యూస్**

బోదకాలు వ్యాధి బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్ ప్రజలను కోరారు. మండల కేంద్రంలోని



నెన్నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిత్తాపూర్ గ్రామంలో క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిత్తాపూర్ గ్రామంలో ట్రాన్మిషన్ అసెస్మెంట్ టి ఏ ఎస్ వన్ సర్వేను నిర్వహించారు. గ్రామస్తుల రక్త నమూనాలను సేకరించి పరిశీలించారు. ప్రజలందరూ ఇంటి పరిసరాలను శు భ్రంగా ఉంచుకోవాలని ,మురికి నీటి నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకోవాలని డాక్టర్ గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పుష్పలత, హెల్త్ అసిస్టెంట్ శివ, గణేష్ ల్యాబ్ టెక్నీషియన్ సుధాకర్, ఎంఎల్ హెచ్పి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

## పత్రికా స్వేచ్ఛను ప్రశ్నించడం, హరించడం, పత్రికా స్వేచ్ఛపై దాడీని ఖండించిన పాత్రికేయులు

**నిర్మల్ ప్రతినిధి అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్.**

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సాక్షి దినపత్రికపై సాగిస్తున్న నిర్బంధకాండను శనివారం నిర్మల్ జిల్లాకేంద్రంలో అన్ని పాత్రికేయ సంఘాలు, నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముక్తకంఠంతో ఖండించారు. స్థానిక ప్రెస్ క్లబ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.



అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడుతూ..ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన ప్రభుత్వాలే కక్ష సాధింపు చర్యలకు దిగడం దారుణం అన్నారు. వార్తలు రాస్తే పోలీసులతో విచారణ చేయించే ప్రభుత్వాన్ని ఎప్పుడు ఎక్కడ ఎన్నడూ చూడలేదని, సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డిని విచారణ పేరిట నిర్బంధించడాన్ని ఖండిస్తున్నామన్నారు. రాజకీయపరమైన కక్ష సాధింపు చర్యలను పత్రికలపై చూపడం సరికాదన్నారు. మరోసారి సాక్షి దినపత్రిక జర్నలిస్టులపై నిర్బంధ కాండ కొనసాగిస్తే నిరసనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే( ఐజేయు) టియు డబ్ల్యూజే(143), టీఎస్ జేయూ,టీ డబ్ల్యూ జె ఎఫ్, టీజేడబ్ల్యుఎఫ్, జాట్, మున్నూరుకాపు జర్నలిస్టు అసోసియేషన్ తదితర పాత్రికేయ సంఘాలతో పాటు నిర్మల్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**మందమర్రి, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

జాతీయ జంతువ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గాలికుంటు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆవులకు, గేదెలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. శనివారం పాడి రైతులకు గాలికుంటు వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ గాలికుంటు ఒక వైరల్ వ్యాధి అని, ఇది ప్రధానంగా ఆవులు, గేదెలు, గొర్రెలు వంటి జంతువుల నోరు, నాలుక, కాళ్ల వద్ద పుండ్లు లేదా బుడగలు రూపంలో కనిపిస్తుందని, ఈ వ్యాధి కారణంగా పశువుల పాల ఉత్పత్తి, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గిపోతుందని తెలిపారు. పశువుల యజమానులు నిర్దిష్ట సమయంలో వాటికి ముందస్తు టీకాలు వేయించుకోవాలని, 6 నెలలు నిండిన దూడ నుండి అన్ని ఆవులకు, గేదెలకు టీకా వేయించాలని, తద్వారా పశువులు గాలికుంటు వ్యాధి బారిన పడకుండా కాపాడ కోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి ఇ కృష్ణవేణి, గోపాల మిత్రులు ఎం రమేష్, రాయమల్లు, అనూప్, మధుకర్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నం పరబ్రహ్మ స్వరూపం

### ... అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది

**బెల్లంపల్లి, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణంలో శనివారం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్



,టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 2020 సంవత్సరంలో ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా ఈరోజున బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 341వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈరోజు కీ శే రాజేష్ కార్య జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు మరియు విజయ్ ఆటో స్టోర్ స్టాఫ్ వారి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు, బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 341వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగిందని, ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు గందు సంపత్, కొమ్ముర్రెడ్డి వెంకటేష్, రాకేష్, రమేష్, భాస్కర్, బొమ్మకంటి బాలకృష్ణ, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, హనుమాండ్ల మల్లక్క, సిద్దమల్ల రఘు, ఎండి యుసుఫ్, చెందు పట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

## మద్యం మత్తులో తండ్రిని కొట్టి చంపిన తనయుడు

**జన్నారం, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం గ్రామపంచాయతీ పరిధిలోగల సేవదాసు నగర్ కాలనీలో శనివారం మధ్యాహ్నం మద్యం మత్తులో తండ్రిని కొడుకు కొట్టి చంపడంతో కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే సేవాదాస్ నగర్ కాలనీకి చెందిన జాదవ్ శంకర్ నాయక్ కు ముగ్గురు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నాడు. అనారోగ్య కారణాలవల్ల శంకర్ నాయక్ భార్య గతంలో మృతి చెందారు. ముగ్గురు కూతుళ్లకు వివాహమైంది. ఏకైక పుత్రుడైన నూర్ సింగ్ కు సైతం వివాహమైంది. నూర్ సింగ్ మరియు అతని భార్య మధ్య తరచుగా గొడవలు జరిగేవని కాలనీవాసులు చెప్పారు. మద్యానికి బానిసై నూర్ సింగ్ భార్యను వేధించడంతో ఆమె పుట్టింటికి వెళ్ళిపోయింది. ప్రస్తుతం ఆ ఇంట్లో జాదవ్ శంకర్ నాయక్, కుమారుడు నూర్ సింగ్ లు మాత్రమే ఉంటున్నారు. తరచుగా తండ్రీ కొడుకుల మధ్య గొడవలు జరుగుతుండేవని కాలనీ వాసులు చెప్తున్నారు. నూర్ సింగ్ మద్యానికి బానిసై తండ్రి జాదవ్ శంకర్ ను డబ్బులు ఇవ్వమని, లేకపోతే చంపుతానని బెదిరిస్తుండే వాడని ప్రచారం జరుగుతుంది. జాదవ్ శంకర్ శనివారం సుమారు ఉదయం 8 గంటల 30 నిమిషాలకు వంట గదిలో రొట్టెలు చేస్తుండగా గుట్టు చప్పుడు కాకుండా వెనుక నుండి వచ్చిన కుమారుడు నూర్ సింగ్ తలపై గట్టిగా కొట్టడంతో జాదవ్ శంకర్ కుప్పకూలిపోయారు. కాలనీ వాసులు గమనించి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన లక్షెట్టిపేట సిఐ రమణ మూర్తి, స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూషలు అక్కడికి చేరుకున్నారు. ఈ విషయంలో లక్షెట్టిపేట సీఐ రమణ మూర్తిని సంప్రదించగా మృతుని కుమార్తె జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## ప్రమాదవశాత్తు స్వర్ణ వాగులో పడి వ్యక్తి మృతి

**సారంగాపూర్,అక్టోబర్ 19,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ప్యారామూర్ గ్రామానికి చెందిన పగడపు భోజన్న (59) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు బోరిగం గ్రామ శివారు స్వర్ణ వాగులో పడి మృతి



చెందినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. పోలీసు వారు తెలిపిన వివరాల ప్రకారం ప్యారామూర్ గ్రామానికి చెందిన భోజన్న గత కొన్ని సంవత్సరాలుగా మతిస్థిమితం బాగాలేక గ్రామంలో తిరుగుతున్నాడని, అతని ఆరోగ్య పరిస్థితిని చూసి మృతుడి యొక్క అక్క మండలంలోని బోరిగాం గ్రామానికి మూడు రోజుల క్రితం తీసుకురాగా శుక్రవారం సాయంత్రం నుండి కనిపించడం లేదని, గ్రామం అంతటా వెతకగా గ్రామ శివారు స్వర్ణ వాగులో మృతదేహం కనిపించిందని,ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోయాడని తెలిపారు.కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన వెల్లడించారు.

# బాడీ బిల్డింగ్ పోటీలలో

### పతకాలు సాధించిన సింగరేణి కార్మికులు

**బెల్లంపల్లి, అక్టోబర్18, సూర్య మేజర్ న్యూస్:**

మహారాష్ట్రలోని నాగపూర్ లో ఈనెల 14 నుండి 16 వరకు జరిగిన కోల్







ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి కార్మికులు పతకాలు సాధించారు. 75 కిలోల విభాగంలో జనగామ మొగిలి రజత పతకం సాధించగా, పెసరి అర్జున్ 70 కిలోల విభాగంలో కంచు పతకం సాధించారు. వీరు పతకాలు సాధించడంతో బెల్లంపల్లి స్కై జిమ్ నిర్వాహకులు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

## మండలంలో బిసి జేఏసీ బంద్ కు సంపూర్ణ మద్దతు

**కడెం, అక్టోబర్ 18,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42% వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రకటించిన బంద్ కు మద్దతు ఇవ్వాలని కడెం మండలంలోని మాసాయిపేట



ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను నాయకులు కోరారు. అనంతరం పాఠశాల నుండి విద్యార్థులను స్వచ్ఛందంగా ఇంటికి పంపించి బంద్ ను విజయవంతం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఇందులో రేషన్ డీలర్ ప్రసిడెంట్ రాజేశ్వర్, గ్రామ విడిసి చైర్మన్ రత్నాల రాజేష్, నాళం శ్రీనివాస్, దుర్గం రాజేష్, ప్రసాద్, పీలి రాజేందర్ తదితరులు ఉన్నారు.

## బెల్లంపల్లిలో అక్టోబర్ 26న మెగా జాబ్ మేళ...

### - జాబ్ మేళా కొరకు క్రీడా మైదానాన్ని పరిశీలించిన మందమర్రి జిఎం

**బెల్లంపల్లి, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లిలో మెగా జాబ్ మేళ-2025 కోసం ఏఎంసీ క్రీడా మైదానాన్ని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ ఆదేశాల మేరకు ఈ నెల 26 తేదీన బెల్లంపల్లి పట్టణంలోని ఏ.ఎం.సీ మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు సింగరేణి సంస్థ, నోబల్ ఎంపవరమెంట్, వారిచే సంయుక్తంగా మెగా జాబ్ మేళా-2025 ను నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు, మందమర్రి, బెల్లంపల్లి, పరిసర ప్రాంతాలలోని సుమారు 7000 మంది నిరుద్యోగ యువత రానున్నట్టు వారు సూచన ప్రాయంగా తెలియచేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏ.ఎం.సి మైదానాన్ని వారు పరిశీలించారు. ఈ జాబ్ మేళాకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీ.జీ.ఎం ఎఫ్ అండ్ ఏ ఆర్. వి.ఎస్.ఆర్.కె ప్రసాద్, వి.టి.సి మేనేజర్ శంకర్, డీ.జీ.ఎం ఈ అండ్ ఎం దూప్ సింగ్, సివిల్ ఎస్.ఈ రాము, ఏరియా సర్వే ఆఫీసర్, బి.దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.



# బంద్ విజయవంతం

### - బీసీ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**ఇచ్చోడ,అక్టోబర్18, సూర్య మేజర్ న్యూస్**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్చేస్తూ ,బీసీ



సంఘాలు పిలుపుమేరకు శనివారం అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో బంద్ విజయవంతమైంది. బంద్ సందర్భంగా బీసీ సంఘం నాయకులు ఒకరోజు ముందు దుకాణ దుకాణానికి వెళ్లి బందు పాటించాలని పిలుపు ఇవ్వడంతో శనివారం నా బంద్ విజయవంతమైంది. శనివారం ఉదయం బీసీ సంఘం నాయకులు ఇచ్చోడ లోని వీధులలో తిరుగుతూ , దుకాణాలు తెరవకుండా మూసి వేయించారు



..బందుకు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పూర్తి మద్దతు ప్రకటించినతో పాటు బాండ్ లో పాల్గొన్నారు .బంధు సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్త రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి నరాల రమణయ్య పెళ్లి నరేష్ మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచకుంటే తమ ఉద్యమము తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు రిజర్వేషన్లు తమ హక్కు అని, రిజర్వేషన్లు అమలుపరిచే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదే అన్నారు .దేశానికి స్వతంత్రం వచ్చి 70 గడుస్తున్న ఆర్థికంగా, రాజకీయంగా , సామాజిక రంగాలలో అగ్రవర్ణాలే పెత్తనం కొనసాగుతుందని జనాభాలో 56% ఉన్న బీసీలకు మొండిచేయి దక్కుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు బీసీల ఉద్యమం ఇది ప్రారంభమైందని ఇక ఈ ఉద్యమము దేశవ్యాప్తంగా కొనసాగి దేశంలో బీసీల రాజాధికారం రావాల్సిందని వారు అన్నారు ఈ కార్యక్రమానికి సంఘీభావం ప్రకటించి రాస్తా రోకో లో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు ఏనుగు కృష్ణారెడ్డి ,బిజెపి మండల అధ్యక్షుడు రమేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి ,ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నేల లక్ష్మణ్, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు పోశెట్టి ,న్యాయవాది దంపాల్ ,ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డిలు బీసీ సంఘం నాయకులు గాడ్జే సుభాస్,,మేరాజ్ అమ్మద్,అబ్దుల్ అజీజ్ ,వెంకటేష్ సామల సుదర్శన్ ,బాలాజీ ,గణేష్, నరాల రవీందర్, బలగం రవి జాదవ్ కిరణ్ ముండే పాండురంగ్, మహదేవ్ స్టే బాబా రావ్ కదా పాన్ పట్టే సుభాష్ముండే , పాండురంగ్,లక్ష్మణ్ చారీ,,శ్రీనివాస్ తదితరులు పాల్గొని బీసీ రిజర్వేషన్ లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు .రిజర్వేషన్ ఉద్యమంలో తమ వంతు పూర్తి మద్దతు, సహకారం అందజేస్తామని బిజెపి కాంగ్రెస్ బీఎస్పీ ధర్మ సమాజ పార్టీ ఎంఐఎం పార్టీలు నాయకులు తెలియపరిచారు బంద్ సందర్భంగా ఏలాంటి అవాచనీయ సంఘటన జరగకుండా ఇచ్చోడ పోలీస్ సిఐ బండారి రాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. రాస్తారోకో చేస్తున్న బీసీ నాయకులను, వివిధ పార్టీల నాయకులను పోలీసులు బలవంతంగా తీసుకెళ్లారు. బస్సులు బందు వల్ల గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ ప్రయాణాలను రద్దు చేసుకొని తిరిగి వెళ్లారు . ప్రైవేట్ విద్యాసంస్థలు బంధ్ సందర్భంగా ఒకరోజు ముందే సెలవు ప్రకటించారు బంద్ కు సహకరించిన వ్యాపార సంఘాలకు, వివిధ పార్టీల నాయకులకు బీసీ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## పొన్నం ఎక్స్ రోడ్డు వద్ద షాపులు ఓపెన్ మండల కేంద్రంలో సంపూర్ణ బంద్

**సిరికొండ, అక్టోబర్ 18: సూర్య మేజర్ న్యూస్**

బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా మండల కేంద్రంలో శనివారం జరిగిన సంపూర్ణ బంద్ సందర్భంగా మండలం మూగబోయింది. వ్యాపార, వాణిజ్య సంస్థలు తలుపులు మూసివేసి బంద్కు సహకరించాయి. అయితే పొన్నం ఎక్స్ రోడ్డు పరిసరాల్లో మాత్రం విభిన్న దృశ్యం కనిపించింది. ఇక్కడ కొంతమంది వ్యాపారులు దుకాణాలు తెరిచి కార్యకలాపాలు కొనసాగించారు.వైన్ షాప్ మాత్రం యథావిధిగా కొనసాగడం స్థానికుల్లో చర్చనీయాంశమైంది. బంద్



నేపథ్యంలో రహదారులపై వాహనాల రాకపోకలు తగ్గగా, కొంతమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు బంద్ విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మద్దతుగా వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు, నాయకులు బంద్లో పాల్గొన్నారు. మండల కేంద్రంలో పోలీసుల పహారా కొనసాగుతుండగా, పరిస్థితి ప్రశాంతంగానే ఉంది.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం 19 అక్టోబర్ 2025

## విద్యాసంస్థల బంద్ విజయవంతం: విద్యార్థి జేఏసీ

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 18,సూర్య మేజర్ న్యూస్:** అగ్రవర్ణలు చేస్తున్న కుట్రలో భాగంగా బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టులో వ్యతిరేకంగా కేసు వేయటం వల్ల,తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ జెఎసి రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన బంద్లో భాగంగా మంచిర్యాల జిల్లాలో విద్యార్థి సంఘాల




ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతం అయింది.ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ లకు 42% శాతం రిజర్వేషన్లు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని అగ్రవర్ణాలు,రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ హైకోర్టులో కేసు వేయడం వల్ల కోర్టు స్టే ఇవ్వడం జరిగింది,హైకోర్టు ఇచ్చిన స్టే ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ సంఘాలు అందరు ఒక్కటై చేపట్టిన బంద్ నీ మంచిర్యాల జిల్లాలోని ఐక్య విద్యార్థి సంఘాలు జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలల మూసి వేపించి విద్యార్థులతో తరగతి గదులు బహిస్కరించా రు.కాంగ్రెస్ పార్టీ బీసీ ప్రజలకు 42% శాతం రిజర్వేషన్లు ఇచ్చినట్లే ఇచ్చి కోర్టు కేసుల ద్వారా నిలుపుదల చేయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు.దీని వెనక అన్ని పార్టీల్లో ఉన్న అగ్ర కుల నాయకత్వం ప్రమేయం ఉందని అన్నారు.బీసీ లకు నిజాయితీగా రావాల్సిన రిజర్వేషన్లు వచ్చేంత వరకు బీసీ సంఘాలు చేపడుతున్న ఉద్యమానికీ ఐక్య విద్యార్థి సంఘాల పూర్తి మద్దతు ఉంటుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ ఛైర్మెన్ చిప్పకుర్తి శ్రీనివాస్,బీసీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ,టీబీఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాగీరి రాజేశ్,బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పురేళ్ళ నితీష్,వీజేఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సల్మాన్,బీసీ విద్యార్థి జేఏసీ మంచిర్యాల జిల్లా నాయకులు తాళ్ల హరీష్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు నస్పూరీ అఖిల్,విద్యార్థి జేఏసీ నాయకులు అవునూరి వేణు,తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన

## కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను పరామర్శించిన కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కుర్మ పల్లి లో



కాంగ్రెస్ నాయకులు బైర మల్లేష్ నానమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 16వ వార్డ్ కాంగ్రెస్ నాయకులు కట్ల రమేష్ గారి మాతృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం ఇటీవల అనారోగ్య పాలైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారేపల్లి రాజయ్య ఇంటికి వెళ్లి త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల యమహా శ్రీనివాస్ కి స్టంట్ వేయగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్, పలిగిరి కనకరాజు, ఎర్రబెల్లి రాజేష్, రామస్వామి, కనుకుంట్ల కనకయ్య,రామ్ సాయి, సరేష్,వెంకట్ రెడ్డి, గోళ్ళ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో బాల్క సుమన్ జన్మదిన వేడుకలు

**మందమర్రి, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

చెన్నూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ జన్మదిన వేడుకలను మందమర్రి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్ జయశంకర్ సార్ చౌరస్తాలో పెద్దపల్లి మాజీ ఎంపీ, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బాల్క సుమన్ ఆరోగ్యంగా ఉండాలని, ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రాబోయే రోజుల్లో బాల్క సుమన్ ఉన్నత పదవులని అలంకరించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం సైనికులుగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ బిఆర్ఎస్, టీబీజీకేస్ యూనియన్ నాయకులు, అన్ని గనుల ఫిట్ కార్యదర్శిలు, వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ నాయకులు, మహిళ నాయకురాళ్ళు పాల్గొన్నారు.



## బీసీ ద్రోహుల దిష్టి బొమ్మల దహనం

**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు బంద్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ఇంచార్జి మహేష్ వర్మ అధ్యక్షతన జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 మండలాల్లో నిరసన తో కూడిన దర్న చేశారు.బీసీ రిజర్వేషన్ 42% రాకుండా అడ్డుకుంటున్న వివిధ పార్టీ సంఘాలు బీసీ ద్రోహుల దిష్టి బొమ్మలను దహనం చేశారు.బంద్ లో



భాగం గా ప్రభుత్వ పాఠశాలలు,వ్యాపార సముదయాలను పూర్తిగా బంద్ చేయించి విజయవంతం చేశారు.మహేష్ వర్మ మాట్లాడుతూ బంద్ ఎందుకు, ఎవరి పై నీరసనతో పిలుపు ను ఇచ్చారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్న 42% రిజర్వేషన్ అంశాన్ని వారి అధికారాలతో బీసీ ప్రజలకు ఇవ్వొచ్చు అన్నారు.కానీ కేవలం బీసీ లపై కపట ప్రేమ ప్రదర్శిస్తూ బీసీలకు రిజర్వేషన్ లను అడ్డుకుంటూ తెలంగాణ బీసీ సమాజాన్ని మోసం చేస్తున్నారని మండి పడ్డారు. అన్నీ పార్టీలు అన్ని సంఘాలు అధికార,ప్రతిపక్ష పార్టీలు బంద్ లో పాల్గొని ఎవరి పై పోరాటం చేస్తున్నారో స్పష్టం చెయ్యాలని ప్రశ్నించారు. కేవలం స్వార్థ రాజకీయాల కోసమే ఈ రోజు బందు కార్యక్రమం జరిగింది అని ఆయన ఆరోపించారు. కానీ బీసీ రిజర్వేషన్స్ అడ్డుకుంటున్న ద్రోహులు, కుట్ర దారులకు నిరసనగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ బందు లో పాల్గొని దిష్టి బొమ్మలను దహనం చేసి ఈ రోజు మంచిర్యాల జిల్లాలో బందు ను విజయవంతం చెయ్యడం జరిగింది అని అన్నారు.రానున్న రోజుల్లో బీసీ వాదాన్ని తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్షన్ని గ్రామ స్థాయి లో తీసుకెళ్లి బలోపేతం చేస్తాం అని స్పష్ట%శీ% చేశారు. ఎప్పటికి అయినా బీసీ వాదాన్ని అడ్డు పెట్టుకొని స్వాలాభం చూసుకుంటున్న బీసీ లు మారాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తో పని చెయ్యాలని పిలుపు ను ఇచ్చారు.బీసీలను మోసం చేసే పార్టీ లకు రాజకీయ సమాధులు కడతాం అని హెచ్చరించారు.

### బాల్క సుమన్ జన్మదిన సందర్భంగా

## బీఆర్ఎస్ యువ నాయకులు రక్తదానం

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ జన్మదినం సందర్భంగా పార్టీ యువ నాయకులు శనివారం రక్తదానం చేసి తమ అభిమానం చాటారు. నియోజకవర్గంలో యువతను అన్ని




రంగాలలో ప్రోత్సహిస్తూ బాల్క సుమన్ అండగా నిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గాంధారి మైసమ్మ ఆలయంలో పార్టీ సీనియర్ నాయకులు బాల్క సుమన్ పేరున అర్చన చేయించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, నాయకులు రామిడి కుమార్, మాజీ కౌన్సిలర్లు జిలకర మహేష్, పోగుల మల్లయ్య, ఓదెలు, అనిల్ రావు, నాయకులు సదానందం, భూమయ్య గౌడ్, కుమార్, గురవయ్య, మీనయ్య, యువ నాయకులు ఆర్నె సతీష్, ఎర్రబెల్లి మూర్తి, నరేష్, పాల్గొన్నారు.

## బీసీల ఐక్యతను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారు

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిబీ ఒడ్నాల శ్రీనివాస్

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం పట్టణ వర్తక సంఘాలు వివిధ విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నాయి, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఒడ్నాల



శ్రీనివాస్ మాట్లాడుతూ..బీసీ కులగననలో రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉన్నారని తేల్చి వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వము చేసిన అన్ని ప్రయత్నాలను కొంతమంది దుర్మార్గులు,బీసీ వ్యతిరేకులు కోర్టులలో కేసులు వేసి బీసీల హక్కులను కాలరాస్తున్నారని, చట్టసభల్లో ఆమోదం పొందిన రిజర్వేషన్ను కేంద్ర ప్రభుత్వము,గవర్నర్ కావాలనే ఆలస్యం చేసి బీసీల ఐక్యతను దెబ్బతీయాలని కుట్రపన్నారని ఆరోపించారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలోని ప్రజలందరూ స్వచ్ఛందంగా బీసీ బందుకు సంపూర్ణ మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, కాంగ్రెస్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్, నీలం శ్రీనివాస్ గౌడ్, మెట్ట సుధాకర్, గోపతి బానేష్, గోపు రాజ%శీ%, కనకం వెంకటేశ్వర్లు, కుర్మ సురేందర్, పలిగిరి కనకరాజు, బత్తుల వేణు, బొద్దుల ప్రేంసాగర్, మేకల శ్రీను, బత్తుల శ్రీను, యువ నాయకులు రామ్ సాయి, నాగేష్, నారాయణ, రాజన్న, హరిప్రసాద్, గోళ్ళ మల్లేష్, బీమా మల్లేష్, రామస్వామి, కనుకుంట్ల కనకయ్య, పందిరి లింగయ్య, నేరెళ్ల చంద్రయ్య, కునారపు శివ, గుర్రం అనిల్, బింగి రమేష్, వివిధ కుల సంఘాల నాయకులు, వ్యాపార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### రైతులు పత్తి విక్రయాలను కపాస్

## కిసాన్ యాప్ ద్వారా నిర్వహించాలి

### చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్

**మందమర్రి, అక్టోబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

కపాస్ కిసాన్ యాప్ పత్తి రైతులకు పారదర్శకంగా, సులభంగా పత్తి విక్రయాలను నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన డిజిటల్ యాప్ ద్వారా రైతులు తమ పంటను సీసీఐ కొనుగోలు కేంద్రాలకు నేరుగా విక్రయించి కనీస మద్దతు ధర పొందవచ్చని వ్యవసాయ శాఖ చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్ రైతులకు సూచించారు. శనివారం కపాస్ కిసాన్ యాప్ పై మండలం లోని అందుగులపేట, సారంగపల్లి గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కపాస్ కిసాన్ యాప్ రైతులకు మధ్యవర్తుల అవసరం లేకుండా పత్తి అమ్మకాల ప్రక్రియను డిజిటల్గా నిర్వహించే అవకాశం ఇస్తుందనీ, ఇందులో స్లాట్ బుకింగ్, పేమెంట్ ట్రాకింగ్, పంట వివరాల నమోదు వంటి సదుపాయాలు వున్నాయని, యాప్ ద్వారా రైతులు తమ చెల్లింపు స్థితి, అమ్మకాల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ యాప్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని తద్వారా ఈ యాప్ లో ఫార్మర్ రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్, నిజ అమ్మకము అను మూడు దశల్లో ఈ యాప్ ను ఉపయోగించుకోవాలన్నారు. మొదటి దశ అయిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వ్యవసాయ శాఖ క్రాప్ బుకింగ్లో పంటల వివరాలు నమోదు చేయుట ద్వారా పూర్తి అయిందన్నారు. రెండో దశ అయిన స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్లే స్టోర్ ద్వారా ఈ యాప్ డౌన్లోడ్ చేసుకొని సమయము తేదీ స్లాట్ బుక్ చేసుకొని మండల పరిధిలోని రైతులకు కేటాయించబడిన సిసిఐ కేంద్రాలలో పత్తి అమ్మకము చేయవచ్చునని అవగాహన కల్పించారు. ఈ స్లాట్ బుకింగ్ సమయంలో రైతులు పట్టాదారు పాసు పుస్తకంతో లింకు ఉన్న మొబైల్ నెంబర్ కి ఓటిపి వస్తుందని, ఇట్టి ఓటిపి నమోదు చేయడం ద్వారా స్లాట్ బుక్ అవుతుందని సూచించారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం తో లింకు ఉన్న మొబైల్ నెంబర్లలో మార్పులు చేర్పులు ఉన్నట్లయితే వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఏఈఓ లాగర్ ఆప్ యందు మార్పులు చేర్పులకు అవకాశం ఉందని కావున ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా వరి కోతలను పూర్తిగా ఆరిన తర్వాత వరి కోతలను చేపట్టాలని, హార్వెస్టర్ బ్లోయర్ ఆన్ చేయాలని, పంక వేగం 18 నుంచి 20 ఆర్ పి యం మధ్య ఉంచాలని, ఈ విధంగా చేయడం ద్వారా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావడానికి అవకాశం కలుగుతుందని, తద్వారా కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు ఉండవని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, ఏఈఓ సైండ్ల కనకరాజు, ఆయా గ్రామాల రైతులు రాచకొండ కమల మనోహర్ రావు, ఫిరోజ్, బండి మహేందర్, కాసర్ల ప్రశాంత్, మహేందర్, గుడి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.